కళ్లెం హైస్కూల్‌ను పరిశీలిస్తున్న పింకేశ్‌కుమార్

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు

అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

లింగాలఘనపురం, జూలై 12 : ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు లేకుండా చర్యలు తీసుకుని విద్యార్థుల కోసం వసతులు కల్పిస్తామని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ తెలిపారు. మండలంలోని కళ్లెం, నవాబుపేటలోని ఉన్నత పాఠశాలలను శుక్రవారం ఆయన సందర్శించారు. పింకేశ్‌కుమార్ మాట్లాడుతూ మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. విద్యారంగానికి నిధుల కొరత లేదని, విద్యార్థులకు వసతులు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రాము, ఎంపీడీవో జలేందర్‌రెడ్డి, ఎంపీవో మల్లికార్జున్, నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి, డీఈ రవికుమార్, ఏఈ లక్ష్మణ్ , హెచ్‌ఎంలు సత్యనారాయణ, యాదగిరి పాల్గొన్నారు.

పాట చిత్రీకరణలో పాల్గొన్న నటీనటులు, యూనిట్ సభ్యులు

బచ్చన్నపేటలో బోనాల పాట చిత్రీకరణ

బచ్చన్నపేట, జూలై 12 : మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయం వద్ద ఓ యూట్యూబ్ చానెల్ ఆధ్వర్యంలో శుక్రవారం బోనాల పాట చిత్రీకరించారు. ఆషాఢమాసం బోనాల సందర్భంగా తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలను పరిరక్షించాలనే లక్ష్యంతో జేఎస్కే ట్యూన్స్ ఈ పాటను ప్రతిష్టాత్మకంగా చిత్రీకరించింది. కవి, సంగీత దర్శకుడు చిలుమోజు సాయికిరణ్ రచించి స్వరపర్చగా, గాయని అనూషతో గీతాన్ని పాడించారు. పన్నీరు విజయం దర్శకత్వంలో చిన్న కొరియోగ్రాఫర్‌గా వ్యవహరించగా పీవోపీ ప్రవీణ్‌బుజ్జి, నటీనటులుగా బబ్లూ జాన్, భూమిక, కిరణ్‌కుమార్, సుజాత, రవళి, ఝాన్సీ, సాత్విక, వర్ష, ఆలయ పూజారి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారుల ఐక్య వేదిక ప్రతినిధి కృష్ణ, రచయితల సంఘం ప్రతినిధి సోమనర్సింహాచారి, శ్రీశ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్ షూటింగ్ చేయించారు. ఆలింపూర్ కోలాట కళాకారులు, బచ్చన్నపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్‌ను నియమించాలి

యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రంజిత్‌కుమార్

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 12 : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సర్వీస్ పర్సన్స్‌ను నియమించాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండలంలోని పలు పాఠశాలల్లో యూటీఎఫ్ సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించారు. రంజిత్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాలల్లో తరగతి గదులను శుభ్రం చేసేవారు లేక అపరిశుభ్రత నెలకొంటున్నదన్నారు. పాఠశాలల్లోని ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చే డైట్, సీటీఈ కళాశాలల్లో వందశాతం పోస్టులు ఖాళీగా ఉండడం సరైంది కాదన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను మూడేళ్ల నుంచే పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో చేర్పిస్తుంటే ప్రభుత్వం ఆరేళ్లకు ప్రాథమిక పాఠశాలల్లో ప్రవేశాలు కల్పిస్తున్నదన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గుతున్నదన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్, కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్, స్టేషన్‌ఘన్‌పూర్ మండల బాధ్యులు నీలకంఠం, రవి, సలావుద్దీన్, రాము, పూర్ణచందర్ పాల్గొన్నారు.

దరఖాస్తుల్లో
తప్పులుంటే సవరించుకోవాలి

ట్రాన్స్‌కో డీఈ హుస్సేన్‌నాయక్

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 12 : జీరో విద్యుత్ బిల్లుల కోసం దరఖాస్తుల్లో తప్పుగా నమోదు చేసుకున్న వారు ప్రజాపాలన సేవా కేంద్రాల్లో సరి చేసుకోవాలని ట్రాన్స్‌కో స్టేషన్‌ఘన్‌పూర్ డీఈ హుస్సేన్‌నాయక్ విద్యుత్ వినియోగదారులకు సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ప్రజాపాలన కార్యక్రమంలో తెల్లరేషన్‌కార్డుదారులు ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తు చేశారని తెలిపారు. విద్యుత్ సర్వీసు నంబర్ తప్పుగా నమోదు చేసుకుంటే తిరిగి ఆన్‌లైన్లో సరిచేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. వినియోగదారుడు ఇల్లు మారితే పాత విద్యుత్ సర్వీస్ నంబరు స్థానంలో కొత్త సర్వీస్ నంబరును నమోదు చేసుకోవాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

TOURS & TRAVELS

★ మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578.
NT-339536

CHANGE OF NAME
★I, KAPARABOINA SAROJINI DEVI (Old Name) R/o. H.No. 3-10-96, Reddy Colony, Hanamkonda Dist.- 506001, have changed my name as KAPARABOINA SAROJA, W/o. KAPARABOINA RAJASHEKARAM (New Name).
NTW-00

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మొక్కలు నాటి అగ్రస్థానంలో నిలవాలి

- జిల్లాను రాష్ట్రంలోనే ముందుంచాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- వనమహోత్సవంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ కావ్య, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 12 : పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటి రాష్ట్రంలోనే జనగామ జిల్లాను స్థానంలో అగ్రస్థానంలో నిలపాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. శుక్రవారం మండలంలోని శివునిపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 75వ వన మహోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా హాజరయ్యారు. కళాశాల ఆవరణలో జిల్లా అధికారులు, విద్యార్థులతో కలిసి వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ జిల్లాలో కోటి మొక్కలు నాటేందుకు కలెక్టర్‌తో పాటు, అటవీ శాఖ అధికారులు ప్రణాళికను రూపొందించి అమలు చేయాలన్నారు. విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ భూముల్లో మొక్కలు నాటి అడవులు పెంచే కార్యక్రమం చేపట్టాలని ఆయన సూచించారు. పల్లెప్రకృతి వనాల్లో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో మొక్కలు పెంచే కార్యక్రమం చేపట్టాలన్నారు. అడవుల పెంపకానికి గ్రీన్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో వచ్చే విద్యాసంవత్సరం నాటికి కళాశాల ప్రిన్సిపాల్ సూచించినట్లు రెండు కొత్త కోర్సులను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని, దీనిని ఇంజినీరింగ్ కళాశాలగా మార్చేందుకు కృషి చేస్తానని కడియం హామీ ఇచ్చారు.

వనమహోత్సవంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కావ్య, కలెక్టర్ రిజ్వాన్‌బాషా, మొక్క నాటుతున్న ఎంపీ, కలెక్టర్

పర్యావరణంతో కూడిన ప్రకృతిని అందించాలి : కడియం కావ్య

ఆరోగ్యానికి మించింది ఏమీ లేదని, రాబోయే తరానికి ఆస్తులు కాకుండా మంచి పర్యావరణంతో కూడిన ప్రకృతిని అందించాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య పిలుపునిచ్చారు. ఒక్కోక్కరు ఐదు మొక్కల చొప్పున నాటాలని, పుట్టిన రోజు సందర్భంగా వీటిని మరింతగా నాటాలని ఆమె సూచించారు. వనజీవి రామయ్య అడవిని తయారు చేశారని, వారిని మనం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

మొక్కలను సంరక్షించాలి : కలెక్టర్

జిల్లాలో 26లక్షల మొక్కలు నాటాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా అన్నారు. ఇందులో ఆరు లక్షల మొక్కలను ఇంటింటికీ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నాటిన మొక్కలను సంరక్షించాలని కోరారు. విద్యాసంస్థల ఆవరణలతోపాటు, ప్రభుత్వ కార్యాలయాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని అధికారులను ఆయన కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, జిల్లా అటవీశాఖ అధికారి లావణ్య, జడ్పి సీఈవో అనిల్‌కుమార్, డీఆర్డీవో మొగులప్ప, డీఎల్‌పీవో వెంకటప్రసాద్, ఆర్డీవో డీఎస్ వెంకన్న, ఎంపీడీవో ఉమాదేవి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ పోచయ్య, ఎంపీవో సుధీర్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

అంకితభావంతో సేవలందిస్తేనే గుర్తింపు

పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య

దేవరుప్పల : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పాఠశాల యాజమాన్యం

దేవరుప్పుల, జూలై 12 : ప్రతి ఉద్యోగి అంకితభావంతో విధులు నిర్వర్తిస్తేనే ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని చిందుయక్షగాన కళాకారుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య అన్నారు. మండలంలోని అప్పిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు శుక్రవారం సన్మానం చేశారు. హెచ్‌ఎం లల్మానాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సమ్మయ్య మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తిలో బదిలీలు సహజమని, విద్యాభివృద్ధికి చేసిన కృషికి గ్రామస్తుల పక్షాన అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయుడు బీకోజీ విద్యార్థులకు అనేక సదుపాయాలు కల్పించారని, అనేక సంస్థలతో పాఠశాల అభివృద్ధి తోడ్పడ్డారని అన్నారు. మాజీ సర్పంచ్ పులిగిల్ల సుధాకర్, ఎస్ఎంసీ చైర్మన్ లోనె మహేందర్ ఉపాధ్యాయులు పాఠశాలకు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు వాంకుడోత్ బీకోజీ, బానోత్ దస్రూ, పోకల సత్యనారాయణ, జ్యోతి, విమలను పాఠశాల యాజమాన్యం పక్షాన ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు శంకర్, నవీన్, రమేశ్, భారతి, ఇందిర, సైదమ్మ, సురేశ్, కోమలత పాల్గొన్నారు.

బాధ్యత పెంచనున్న పదోన్నతులు

రఘునాథపల్లి, జూలై 12 : పదోన్నతులు ఉద్యోగుల్లో మరింత బాధ్యతను పెంచుతాయని మండల నోడల్ ఆఫీసర్ రఘునందన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఖిలాషాపూర్ కాంప్లెక్స్ పరిధిలోని జాఫర్‌గూడెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించి అశ్వరావుపల్లి పీఎస్ హెచ్‌ఎంగా పదోన్నతిపై వెళ్తున్న భద్రుకు శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు. హెచ్‌ఎం శాగ కైలాసం అధ్యక్షతన జరిగిన సమావేశంలో రఘునందన్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం సాధన చేస్తూ విద్యార్థులకు కొత్త విషయాలు నేర్పించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ భారతి, రవీందర్, సునీల, అనురాధ, పంచాయతీ కార్యదర్శి కోటి, సీఆర్‌పీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భద్రును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

భక్తిశ్రద్ధలతో పీరీల ఊరేగింపు

పాలకుర్తి, జూలై 12: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పీరీల సందడి షురువైంది. మొహర్రం వేడుకలు సమీపించిన తరుణంలో సంప్రదాయరీతిలో భక్తులు పీరీలను ప్రతిష్ఠించారు. శుక్రవారం మండల కేంద్రంలో డప్పుచప్పుళ్లతో వీటిని ఊరేగించారు. వీధుల్లో ఇంటింటికీ వెళ్తున్నప్పుడు మహిళలు భక్తి శ్రద్ధలతో జలాభిషేకం చేశారు. కొబ్బరి కుడుకలు, పూలమాలలతో పీరీలను ఆలకరించారు. మతసామరస్యాన్ని ప్రతిబింబించేలా కొలిచారు. ఈ కార్యక్రమంలో బండి కొండయ్య, జీడి మధు, ఉప్పలయ్య కుమార్, సాహెబ్, యాకూబ్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో పీరీలను ఊరేగిస్తున్న భక్తులు

విద్యుత్‌షాక్‌తో ప్రైవేట్ కార్మికుడి మృతి

- సిబ్బంది నిర్లక్ష్యంపై వనపర్తిలో గ్రామస్తుల ఆగ్రహం
- మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్

లింగాలఘనపురం, జూలై 12: విద్యుదాఘాతంతో ఓ ప్రైవేట్ విద్యుత్ కార్మికుడు కరెంటు స్తంభంపైనే మృతి చెందిన ఘటన మండలంలోని వనపర్తిలో శుక్రవారం జరిగింది. విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతోనే కార్మికుడు మృతి చెందాడని, మృతుడి కుటుంబానికి న్యాయం చేసేంతవరకూ మృతదేహాన్ని తరలించొద్దంటూ గ్రామస్తులు అడ్డుకోవడంతో దాదాపు ఆరు గంటలపాటు గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. దీంతో కరెంటు స్తంభంపైనే మృతదేహం ఉండిపోయింది. ప్రత్యక్ష సాక్షులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. వనపర్తి సబ్‌స్టేషన్ పరిధిలో వనపర్తి, నేలపోగుల, మర్రితండా ఫీడర్లలో విద్యుత్ సరఫరా జరుగుతుంది. వనపర్తి గ్రామంలో విద్యుత్ సరఫరాలో ఏర్పడిన లోపాన్ని సరి చేసేందుకు జేఎల్ఎం సురేశ్‌నాయక్ అభ్యర్థన మేరకు సబ్‌స్టేషన్ ఆపరేటర్ రవి వనపర్తి ఫీడరులో విద్యుత్ సరఫరాను నిలిపి వేశాడు. ఈ క్రమంలో ప్రైవేట్ కార్మికుడు కుక్కల మల్లేశ్(35) గ్రామంలోని కరెంటు స్తంభాన్ని ఎక్కగా, మర్రితండా ఫీడరులో విద్యుత్ సరఫరా ఉండడంతో మల్లేశ్ విద్యుదాఘాతానికి గురై స్తంభంపైనే ప్రాణాలు వదిలాడు. సిబ్బంది అజాగ్రత్త, అసమర్థతతోనే మల్లేశ్ మృతి చెందాడని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహానికి గురై, కుటుంబానికి న్యాయం చేసేదాకా మృతదేహాన్ని తరలించొద్దంటూ అడ్డుకున్నారు. ధర్నా చేపట్టారు. విద్యుత్ సిబ్బందిపై దాడిగి దిగి నిరసన చేపట్టారు. దీంతో దాదాపు ఆరుగంటలపాటు మృతదేహం విద్యుత్ స్తంభంపైనే ఉండిపోయింది. స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ భీబ్ శర్మ పోలీస్ సిబ్బందితో వనపర్తికి చేరుకొని విద్యుత్ అధికారులు, గ్రామస్తులతో చర్చించారు. ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, పరిహారం ఇచ్చేలా ఒప్పందం కుదరడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్‌యాదవ్, లింగాలఘనపురం, రఘునాథపల్లి ఎస్సైలు చింత రాజు, నరేశ్‌తో పాటు పోలీసులు గ్రామంలోకి రావడంతో ఉద్రిక్తత నెలకొంది. మృతుడికి భార్య భాగ్యలక్ష్మి, కూతురు శృతి, కుమారుడు చరణ్ ఉన్నారు. ఘటనాస్థలిని విద్యుత్‌శాఖ ఏడీ అనిల్‌కుమార్, ఏఈ శంకరయ్య పరిశీలించారు.

స్తంభంపై మల్లేశ్ మృతదేహం (ఇన్‌సెట్‌లో ఫైల్ ఫొటో)

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

దేవరుప్పుల, జూలై 12: దేవరుప్పుల సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సుధాకర్ తెలిపారు. దేవరుప్పుల, కొత్తవాడ, కామారెడ్డిగూడెం, మన్‌పహాడ్, గొల్లపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

గవర్నమెంట్ ప్లీడర్‌గా వెంకట్‌రెడ్డి

దేవరుప్పుల, జూలై 12: మండల కేంద్రానికి చెందిన ఈదునూరి వెంకట్‌రెడ్డిని హైకోర్టులో గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీపీలుగా 19 మందిని నియమిస్తూ ఆదేశాలిచ్చింది. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం గవర్నమెంట్ సెక్రెటరీ, లీగల్ అఫైర్స్,లెజిస్లేటివ్ అఫైర్స్ అండ్ జస్టిస్ ఆర్ తిరుపతి ఉత్తర్వులను జారీ చేశారు. ఈదునూరి వెంకట్‌రెడ్డి గత 29 ఏళ్లుగా హైకోర్టులో అడ్వకేట్‌గా పనిచేస్తున్నారు. వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తనను జీపీగా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సహకరించిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

దేవరుప్పుల రాణా తనిఖీ

దేవరుప్పుల, జూలై 12: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం సాయంత్రం పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు పలు సూచనలు చేశారు. బాధితుల నుంచి తీసుకున్న పిటిషన్లపై విచారణ, కేసుల పర్యవేక్షణ, రిసిప్షన్ కౌంటర్ పనితీరు, వాహనాల తనిఖీ, నైట్ పెట్రోలింగ్‌పై అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో సత్సం బంధాలపై వారికి వివరించారు. అనంతరం వాహన తనిఖీ నిర్వహించి ధృవీకరణ పత్రాలు లేని వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. కొడకండ్ల ఎస్సై శ్రవణ్‌కుమార్, ఏఎస్సై సదానందం, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, శ్యాంసుందర్, అశోక్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

చిల్పూరు, జూలై 12 : కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు శుక్రవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్య చెక్కులను పంపిణీ చేశారు. ఇన్‌చార్జి తహసీల్దార్ విమలవెంకటరమణ, స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న ఆధ్వర్యంలో 74 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. మరోవైపు 26 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ వెంకటేశ్వరపల్లె నుంచి చిల్పూరు, వెంకటాద్రిపేట వరకు, పల్లగుట్ట క్రాస్ నుంచి పల్లగుట్ట, కృష్ణాజిగూడెం, ఫతేపూర్ వరకు, కొమ్ముగుంట నుంచి లింగపల్లి, శ్రీపతిపల్లి, కొండపూర్ వరకు డబుల్ రోడ్లుగా మార్చుతామన్నారు. బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ విజయ్‌కుమార్, ఎంఆర్ఐ కల్వల శ్రీనివాస్, ఎంపీవో శ్రీపాద మాధుసుధానాచారి, ఆలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి తీగల మహేందర్, మండల పార్టీ అధ్యక్షుడు గడ్డమీది సురేశ్, పోలెపల్లి రంజిత్‌రెడ్డి, మల్లారెడ్డి, మామిడాల లింగారెడ్డి, మర్రిప్రసాద్, భూక్యా రమేశ్‌నాయక్, సమ్మయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియం, ఎంపీ కావ్యకు సన్మానం

మండలంలోని చిన్నపెండ్యాలలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కావ్యను సత్కరించారు. జాతీయ చేనేత సెల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, పద్మాశాలి సంఘం మండల అధ్యక్షుడు గజ్జెల దామోదర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఇల్లందుల యాదగిరి, చిల్పూరు ఆలయ కమిటీ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, నాయకులు తాళ్లపల్లి భిక్షపతి, సంపత్‌కుమార్, భూక్యా రమేశ్‌నాయక్, వెంకటస్వామి, నాగభూషణ్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నివారణకు కృషి చేయాలి

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 12 : ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎన్‌సీసీ అధికారి శాంతి అన్నారు. నో ప్లాస్టిక్ డే సందర్భంగా చాగల్లు జడ్పీ హైస్కూల్‌లో ఎన్‌సీసీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. 'ప్లాస్టిక్ బ్యాగులు నిషేధిద్దాం, పేపర్ బ్యాగులను వినియోగిద్దాం..' అనే నినాదాలతో ఎన్‌సీసీ కేడెట్స్ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ అధికారి శాంతి, ఇన్‌చార్జి హెచ్‌ఎం అంజిరెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల మనషులతో పాటు జీవరాశులకు ఎంతో నష్టాన్ని కలుగజేస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించేలా అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎన్‌సీసీ అధికారి కే. ప్రకాశం, ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, సోమరాజు, ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, విజయకుమారి, శ్రీనివాస్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ప్రథమ స్థానంలో వర్షిత

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోస్టర్ తయారీ పోటీల్లో చాగల్ జడ్పీ హైస్కూల్ విద్యార్థిని వర్షిత ప్రథమ స్థానంలో నిలిచింది. దీనికి సంబంధించిన వివరాలను పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం అంజిరెడ్డి, డ్రాయింగ్ టీచర్ దేవేందర్ కౌర్ తెలిపారు. వర్షితకు ప్రథమ బహుమతితో పాటు, రూ.500 నగదును డీఈవో రాము అందించినట్లు తెలిపారు.

చాగల్ గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌సీసీ కేడెట్లు

ఏపీ మాజీ సీఎం జగన్‌ను కలిసిన బొడ్డు ప్రవీణ్

బచ్చన్నపేట, జూలై 12 : ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని శుక్రవారం మండలంలోని లింగంపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నేత బొడ్డు ప్రవీణ్‌కుమార్ కలిశారు. ఏపీలోని తాడేపల్లిలో జగన్‌ను కలిసి తెలంగాణలో రాజకీయ పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ రెండోసారి జగన్ సీఎం కావాలని సైకిల్‌యాత్ర చేపట్టానని గుర్తు చేశారు. గత ఐదేళ్లు ఏపీ ప్రజలకు జగన్ ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారని ప్రవీణ్ పేర్కొన్నారు.

'ప్రేమోన్మాదిని కఠినంగా శిక్షించాలి'

జఫర్‌గఢ్, జూలై 12 : గిరిజన యువతిని ప్రేమ పేరుతో మోసం చేసి, కుటుంబ సభ్యులను కిరాతకంగా హతమార్చిన ప్రేమోన్మాది నాగరాజును కఠినంగా శిక్షించాలని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి జువారి రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం గుండెంగ శివారు పదహారు చింతల్ తండాకు చెందిన దీపికను ప్రేమించి మోసం చేయడమేగాక ఆమె తల్లిదండ్రులను నాగరాజు హతమార్చాడని తెలిపారు. నిందితుడిని ప్రభుత్వం కఠినంగా శిక్షించడంతో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన కోరారు. సమావేశంలో నాయకులు రవి, బాలాజీ, దేవేందర్ పాల్గొన్నారు.



కమిటీ సభ్యుల నుంచి రసీదు తీసుకుంటున్న శ్రీధర్‌గౌడ్

కాశీ విశ్వనాథ ఆలయానికి విరాళం

నర్మెట, జూలై 12 : మండల కేంద్రంలోని కాశీ విశ్వనాథ శివాలయ అభివృద్ధికి గ్రామానికి చెందిన గోపగోని శ్రీధర్‌గౌడ్ రూ.1,00,116 విరాళంగా అందించారు. ఈ మేరకు శుక్రవారం ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు గంగం నర్సింహ్మారెడ్డికి అందించారు. విరాళం అందించినందుకు శ్రీధర్‌ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధికి దాతలు విరాళాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమ